RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

₹ : 5

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

www.facebook.com / christavanaadu

www.christavanaadu.weebly.com

**CHRISTAVANAADU**
TELUGU FORTNIGHTLY
REGD. NEWS PAPER

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040.
A .P, INDIA. Call : 9346960601, 9490266640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 10 సంచిక : 11
ఎడిటర్ : వై.కనకరాజు
2016 జనవరి 16-31
పేజీలు : 8

PUBLISHED FROM **VISAKHAPATNAM**

CHRISTAVANAADU WhatsApp : 8333012184

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు! 'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.

**యు.పి.ఎఫ్.**
ఆదివారపు సాయంకాల ఆరాధన
**ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్**
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్‌లో జరుగును.




జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్

సమయము :
సా॥ 5గం॥ల నుండి
8.30 ని॥ల వరకు

అందరికి ఆహ్వానము

వివరములకు :
040-27624030

అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.
బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.




ప్రపంచంలో ఒకదేశంనుండి ఇంకోదేశం, జాతి నుండి ఇంకోజాతి, మతం నుండి ఇంకో మతం తమ ఉనికి కాపాడుకొనుటకు అనగా రక్షించుకొనుటకు ప్రయత్నించుట మనకు తెలియని సంగతేంకాదు. ఈ విషయంలో అనేక సిద్ధాంతాలు, సమైక్యతలు, ఎవరికి వారు కూటమిగా ఏర్పడుట కూడా లోకవిదితమే! ఆవిధంగా ఎవరికి వారే రక్షించుకొంటున్నామనే నమ్మకంలో ఉంటున్నారన్నదీ తెలిసిందే. మనకైతే బైబిలునందు లోకరక్షకుడు యేసుక్రీస్తు అని వ్రాయబడిందాన్ని బట్టి ఆయనే మనల్ని రక్షిస్తున్నారని నమ్ముతున్నాం. దాన్ని బట్టి యేసుక్రీస్తు ఏదో ఒక దేశానికో, వర్గానికో, కులానికో, జాతికో లేక మతానికో రక్షకుడు అని తలచుటకు మనకు అవకాశం లేదు. ఆయన లోకరక్షకుడు గాన లోకాన్నంతయు ఆయనే రక్షిస్తున్నారన్న నమ్మకం కలిగి జీవిస్తున్నాం. ఆయన రక్షణ ఎటువంటిదనేది ఎరిగేందుకు బైబిలును తెలుసుకొనుట తప్పనిసరి. 2



ఈ క్షణం ఆనందాన్ని అనుభవించకపోతే తర్వాతి క్షణం ఆనందాన్నిస్తుందని ఎలా అనుకుంటావు?
- పరిపూర్ణానంద, కాకినాడ



దేవుని కార్యాలు మనలో జరుగుతుంటే సమస్యలు క్లియరవుతుంటాయి. జరుగకపోతే పెరుగుతుంటాయి.
- బ్రదర్ కె. రత్నకుమార్, గుంటూరు.



మాట పోగొట్టుకున్న తర్వాత మనిషికి ఎన్ని ఉన్నా లేనట్టే.
- అక్కినేని
(భక్త తుకారం చిత్రంలో)



**ప్రొఫెసర్ పి.శామ్ కుమార్**
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.

స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో

**వాక్యాన్వేషణ**

కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి.లో
ప్రతిరోజు మధ్యాహ్నం
1:30 ని॥ లకు

వివరములకు : 9 666 444 222

ఆంధ్రప్రదేశ్ **N**ORTH **E**AST **W**EST **S**OUTH తెలంగాణ

# కెసియార్ దూకుడు!



**తె**లంగాణలో అన్నిటా అంతటా సియం కెసియార్ దూకుడు సుస్పష్టం. ప్రతిపక్షాలు ఉనికిని కాపాడుకునేందుకే శ్రమించాల్సిరావడం చూడగలుగుతున్నా. కాంగ్రెస్, టిడిపి, బిజెపి వారు కొన్ని సందర్భాల్లో ఏకం కావడం చూస్తుంటే సియం కెసియార్ విజృంభన ఏమేరకుందో తెలిసిపోతుంది. ఎక్కడికక్కడ వరాలు జల్లులతో ప్రజల మనసుల్ని దోచేస్తున్నారన్నది ఆ పార్టీవారికి ఎంతో బలాన్నిస్తూంది. ఆంధ్ర ప్రాంతం వారెక్కువగానున్న హైద్రాబాద్ పరిస్థితీ అందుకు భిన్నంగా లేదు. ఇక్కడ కెటియార్ కలయతిరుగుతున్నారు. ఇదిలాగే సాగితే రాబోవు రోజుల్లో మిగతా పార్టీలు గడ్డుస్థితిని ఎదుర్కోక తప్పదంటున్నారు విశ్లేషకులు. విపక్ష నాయకులు పార్టీ పరంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో.. సియం కెసియార్ దూకుడుని ఎంత వరకు నిలువరించగలుగుతారోనన్న ఉత్కంఠ ఆ యా పార్టీల కేడర్‌లోను, కార్యకర్తల్లోను చర్చలకు దారితీస్తుంది.

**టిప్స్** * నిమ్మచెక్కను మిక్సీలో వేసి మెత్తగా చేసి దానికి కొద్దిగా తేనె, ముల్తానీ మట్టి, కాసిని నీళ్లు చేర్చి ముఖం, మెడ, చేతులకు రాసి అది ఆరాక గోరువెచ్చటి నీళ్లతో కడిగితే చర్మం మీద మృతకణాలు తొలగిపోయి కాంతిమంతంగా తయారవుతుంది.

* రాగి గిన్నెల అడుగుభాగంలో టమాటా సాస్‌తో రుద్ది కొద్దిసేపయ్యాక కడిగేస్తే అడుగున ఉన్న పదార్థాల తాలూకు మరకలు వదిలిపోతాయి.

* పచ్చిబఠాణీలు ఉడికించేటప్పుడు అందులో కొద్దిగా వెనిగర్ జోడిస్తే అవి రంగుమారవు.

మెదక్ జిల్లా సదాశివపేట లో అతి పెద్ద ఫ్యామిలీ వస్త్ర ప్రపంచం!







డిస్కౌంట్ ధరలతో ...!
పిల్లలు నుంచి పెద్దలు వరకు అందరికి అవసరమయ్యే అన్ని రకముల వస్త్రాలు
**లభించే ఒకే చోటు!**

బస్టాండ్ వెనుక, సదాశివపేట, మెదక్ జిల్లా,
తెలంగాణ రాష్ట్రం.

ప్రతి సంవత్సరము ఎంతోమంది వధూవరులను జత చేస్తున్న ఘనత


**Good Time**
MARRIAGE LINES

**గుడ్ టైమ్**
మ్యారేజ్ లైన్స్

మీ పిల్లలకు మంచి వివాహ సంబంధము
కొరకు ఎదురుచూస్తున్నారా...!
అయితే ఒక్క ఫోన్‌కాల్‌తో మీకు తగిన
వివాహ సంబంధ సమాచారాన్ని
వెంటనే తెలుసుకోండి.

వివరములకు
e-mail :gtmarriagelines@gmail.com
99 59 83 65 77
89 77 77 07 27
విజయవాడ - హైదరాబాద్ - వైజాగ్

మారుమనస్సుపొందిన వారికొరకు ప్రత్యేక క్రైస్తవ వివాహ వేదిక




## ● చర్చి కడిగితే సేవ? ● చర్చిలో కుర్చీలు, చాపలు వేస్తే సేవ?

## ● వాల్‌పోస్టర్లు అంటిస్తే సేవ? ● వీరి మీటింగుల పాంప్లెట్స్ పంచడం సేవ?

ఇలా సేవంటూ లేఖనాల్లో అవగాహనలేని వారిని, అమాయకుల్ని, యవ్వనస్థులైన స్త్రీలను, యువతను వాడుకొంటూ తమ పబ్బం గడుపుకుంటున్న పాస్టర్లు ఉండుట దౌర్భాగ్యం. పాస్టర్ల కుటుంబాల్లో పిల్లలు, స్త్రీలు, యవ్వనస్థులు మాత్రం ఆ సేవలు(?) చేయరు! వారికి ఆ సేవల ద్వారా లభించే ఫలితం అక్కర్లేదా అని ఆ యా సంఘటనలను, తద్వారా వీధుల్లో జరిగే చర్చలను చూస్తున్న, వింటున్న అనేకమంది బాధపడుతున్నారు. ఆ పాస్టర్లు చేస్తుంది లేఖనానుకూలమా అని ప్రశ్నిస్తున్నారు. దీనికి అటువంటి పాస్టర్లేం చెబుతారో మరి! - బ్రదర్ వైకెయార్

(మొదటిపేజీ తరువాయి ) యేసుక్రీస్తు జననానికి ముందే దేవుడు (మనందరకును తండ్రి) తన దూత ద్వారా శుభవర్తమానమును మరియ భర్తయైన యోసేపునకు ప్రకటించారు. ఆ వర్తమాన వాక్యం....



ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును. ⋆

వతన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను

పై వాక్య సారాంశము మనం గ్రహిస్తే తన ప్రజలను వారి పాపముల నుండి రక్షించే రక్షకుడే యేసు అని తెలుస్తుంది. మానవులు దైవభీతి కలిగినచో పాపములు చేయకుందురు. అయినను లోకంలో శరీరాన్ని బట్టి అనేక ఆశలలో పడుటవలన అందరూ పాపం చేయుటకు ఆస్కారమేర్పడు తుందనుట నిర్వివాదాంశం. దేవుని నమ్మే కొందరు తమ మరణానంతరం దేవుని చెంతకు చేరాలని తలస్తూ పుణ్యకార్యాలు చేయుట చూస్తున్నాం. అవి తమను దేవుని చెంతకు

నడిపిస్తాయని వారి నమ్మిక. మరికొందరు రకరకాల బలులు సమర్పించి వాటి రక్తం చిందించుట వలన చేసిన పాపాలు పోగొట్టుకుంటు న్నామని తలస్తారు. ఏదేమైనప్పటికీ దైవచింతన కలవారు తమ పాపాలను బాపుకొనుటకే అధిక ప్రాధాన్యతనిస్తారు. యుక్తవయసులో వున్నవారు పాపాల విషయమై ఆలోచింపలేక పోవచ్చునేమో గానీ కొంత వయసు వచ్చిన తరువాతైనా లేక వృద్ధాప్యంలోనైనా పాపాలను బాపుకొనుటకే ప్రయత్నిస్తారు అన్నదీ నమ్మదగినదే! బైబిలునందు మానవులు తమంతట తామే పాపాలను పరిహరించుకోలేరని వ్రాయబడింది. ఎందుకనగా......

వ ఏ బేధమును లేదు; అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు

పై మాట ఎంత అక్షరసత్యమో అందరూ గ్రహించాలి. పై దేవుని మాటను బట్టి పాపములు చేయువారు దేవుని 'మహిమ'ను పొందలేరని తేటతెల్లమైంది. దేవుని మహిమనే మనము పొందకపోతే 'దేవుని' ఎట్లు చేరగలము? ఆలోచించండి! అయితే దేవునిని ఎట్లు పొందగలము?

కృపా కనికరములు గల దేవుడు మనందరను రక్షించుటకు (పాపముల నుండి) తన ప్రియకుమారుని లోకమునకు పంపి తన చిత్తము నెరవేర్చుకున్నారని బైబిలు చెబుతుంది. దేవుని చిత్తం మనం ఆయన చెంతకు చేరుటయే! ఆయన చెంతకు మనం చేరాలంటే మనం పాపులముగా ఉండరాదు. మన పాపాలు కడిగివేయబడాలంటే రక్తం చిందింపబడాలి. ఆ రక్తం పరిశుద్ధమైనదై ఉండాలి. అపుడే మనం పరిశుద్ధులమౌతాం. పాప క్షమాపణకు రక్తం అవసరమని బైబిలు సాక్ష్యమిస్తుంది.

వరక్తము చిందింపకుండా పాపక్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పచవచ్చును.

మన పాపాలు క్షమించబడాలంటే రక్తం చిందించాలని పైనున్న దేవుని వాక్యం చెప్తుంది. రక్తమంటే ప్రాణమని అదే బైబిల్ చెబుతోంది. అంటే ప్రాణం పెట్టాలన్నది దైవోద్దేశమని గ్రహించాలి. దేవుడు రక్తబలిని కోరువారు కారన్నది ప్రభువు మాటలనుబట్టి గ్రహించగలం. అందువల్లే ప్రభువు శరీరధారిగా తన రక్తాన్ని (ప్రాణాన్ని) దైవచిత్తానుసారంగా మనకోసం చిందించారన్నదే బైబిల్లో గల అనేక లేఖనాల సారాంశం. పాపక్షమాపణ నిమిత్తం చిందింప వలసిన రక్తం మనదైతే అది మనకు క్షమాపణ తేలేదు. మనం పాపం చేయువారము కాబట్టి. పాపం చేయనటువంటి వారి రక్తం చిందింపబడాలి. అంతగా పాపం చేయకుండా జీవించువారెవరని మనం ఆలోచిస్తే పరిశుద్ధ గ్రంథమైన బైబిలు నందు ప్రభువైన యేసుక్రీస్తు మాత్రమే కనబడతారు. ఆయన మనకు మాత్రమే కాదు, లోకానికిని ఆశ్చర్యకారణంగా, ఆలోచించు కారణంగా కనబడి, అనేకులను తన గురించి పరిశోధించునట్లు చేయుచున్నారనేది అందరికీ తెలిసిన సంగతే! ఇందును బట్టి బైబిలును మనం దేవుని జ్ఞానగ్రంథమని, చరిత్రలో ఆధారాలు గల గ్రంథమని నమ్ముతున్నాం. అందువల్ల బైబిలును అనుదినం పరిశోధించి తెలుసుకోవాలి. దేవునితో యేసుక్రీస్తు పలుకుచున్న మాటగా వ్రాయబడిన లేఖనాన్ని చూద్దాం. పరలోకంనుండి లోకమందు ఆయన ప్రవేశించుచున్నప్పుడు....

వబలియు అర్పణయు నీవు కోరలేదు గానీ నాకొక శరీరమును అమర్చితివి. పూర్ణహోమములును, పాపపరిహారార్థ బలులును నీకిష్టమైనవి కావు. అప్పుడు నేను-గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము దేవా- నీ చిత్తము నెలవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నా నంటిని.

మనందరం ఇప్పుడును, మరణించిన తరువాతను దేవుని వారముగా ఉండాలనేదే దేవుని చిత్తం. ఆ చిత్తాన్ని నెరవేర్చుటకు, మన పాపాలను కడిగివేయుటకు యేసుక్రీస్తు శరీరధారిగా వచ్చి, తన జీవితం దేవుని కొరకు అంకితం చేసి పరిశుద్ధునిగా జీవించి, తన పరిశుద్ధ రక్తంచే మన పాపాలను నిత్యం కడుగుతున్నట్లు మనం తెలుసు కుంటున్నాము.

మన పాపాలు యేసురక్తంలో కడగబడాలంటే మనలో కొన్ని అర్హతలుండాలి! లేనియెడల మనం క్రైస్తవులమని చెప్పుకొన్ననూ ఆయన రక్తం మన పాపాలను కడుగదు. ఆ అర్హత ఎమిటో చూద్దాం.

వఆయన వెలులోనున్న ప్రకారం మనమును వెలుగులో నడిచిన యెడల మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసురక్తము ప్రతిపాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును

పై వాక్యాన్నిబట్టి మనం, మనం చేయు ప్రతి క్రియ వెలుగు ప్రకారమైనదేనా అని సరిచూచుకోవాలి. వెలుగులో నున్నదేదైనా అందరికి తేటతెల్లంగా కనబడ్తుంది. మరి మన క్రియలు అందరికి కనబడితే, చూచే అందరిచే ఆమోదయోగ్యంగా ఉంటాయా? లేక రహస్యంగానే ఉంచుటకును, ఉండుటకును అతిగా ప్రయాస పడుతున్నామా? మనకై మనం ఈ ప్రశ్నలు వేసుకోవాలి. తండ్రియైన దేవుడు మనల్ని సాధనాలుగా ఏర్పరచుకొన్నారని నిరంతరం గుర్తుంచుకోవాలి. యేసు క్రీస్తువారైతే పుట్టగానే రక్షకుడుగా ప్రకిటింపబడ్డారు. లోకంలో ఎవరైనా పుట్టగానే వారేమవుతారో ఎవరూ చెప్పలేరు. కానీ మనకైతే దేవుడు తన కుమారుడైన క్రీస్తును గూర్చి లోకరక్షకుడని బైబిలునందు వ్రాయించి బయలుపరచారు.

ఆయన గూర్చి అనుదినం ధ్యానిస్తున్న మనమే ఆయన మనకు మాత్రమే రక్షకునిగా తలచక ఆయన అందరికి రక్షకుడని ప్రకటింపబద్ధులమైయున్నాము. బైబిలునందున్న ప్రతి ప్రవచనం క్రీస్తునందు ఎట్లు నెరవేరుట చూచామో అట్లే క్రీస్తును గూర్చి ప్రతిమాట చరిత్రలో నెరవేరుట చూస్తున్నాము. మనం ప్రకటించే సువార్త వాక్యానికి దేవుడు నాటి నుండి నేటివరకు అనేక ఆధారాలను బయలుపరుస్తూనే ఉన్నారు. అవి లేఖనాలకు బలం చేకూరుస్తుండగా యేసుక్రీస్తును మనకు మాత్రమే కాదు అందరికి వారి వారి పాపాల నుండి రక్షించే రక్షకుడని మనం ప్రకటించాలి.

వఆయనే మన పాపములను శాంతికరమై యున్నాడు; మన పాపములకు మాత్రమే కాదు; సర్వలోకమునకు శాంతికరమైయున్నాడు.

ప్రియులారా! బైబిలును కలిగివున్న మనందరము యేసుక్రీస్తును లోకరక్షకునిగా ప్రకటింపబద్ధులమన్నది నిరంతరం గుర్తుంచుకోవాలి. అలాగే లోకంలో గల మనుష్యులందరూ ఆ దేవుని కుమారులేయని, మనందరికి దేవుడే తండ్రియని, మనదంతా ఒకే కుటుంబమని, ఆ కుటుంబానికి యజమాని దేవుడేయని, ఆ దేవుని జ్యేష్ఠ కుమారుడే మన ప్రభువైన యేసుక్రీస్తని ప్రకటింపబద్ధులం.

వతండ్రి (దేవుడు) తన కుమారుని (యేసుక్రీస్తు) లోకరక్షకుడుగా ఉండుటకు పంపియుండుట మేము చూచి సాక్ష్యమిచ్చుచున్నాము

యోహానుచే పరిశుద్ధాత్మ దేవుడు ఆనాడు వ్రాయించిన వాక్యం మీరు చదివారు. వారు యేసును 'చూచి' సాక్ష్యమిచ్చారు. చూడక నమ్మి ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చువారు భవిష్యత్తులో ఉంటారనే భవిష్యత్ జ్ఞానమెరిగిన దేవుడు చూడక నమ్మినవారు ధన్యులు అని బైబిలునుందు వ్రాయించారు. అందును బట్టి ప్రభువును శరీరధారిగా చూడకపోయిననూ వాక్యరూపేణా చూస్తూ, ఆ వాక్యాన్ని పరిశోధిస్తూ తెలుసుకుంటూ అనేకులకు సాక్ష్యమిచ్చుచూ ధన్యులుగా ఉందాము. ప్రభువిచ్చిన వాగ్దానానికి వారసులమౌదాం. మన వలన వినిన వారందరూ బైబిలునందున్న ఈ క్రింది వచనం పలుకునట్లు చేయగలిగితిమా మనం మరి ధన్యులమే! అలా జరిగిననాడు తండ్రియైన దేవునిని, కుమారుడైన యేసుక్రీస్తుని మన జీవితాలలో మనం అనుసరించినట్లే.

వమా మట్టుకు మేము విని, యీయన (యేసుక్రీస్తు) 'నిజముగా లోకరక్షకుడని' తెలిసికొన్నామనిరి

పై విధంగా కొందరి చేతనైననూ అనిపించగలిగే విధంగా జీవించుటయే క్రైస్తవజీవితం. మన జీవితాలకు అంతటి భాగ్యం ప్రభువు సంపూర్తిగా దయచేయును గాక

## అంతర్జాతీయ (ఇంటర్నేషనల్) ప్రసంగీకులు / చాలెంజర్లు / పేర్లకు ముందు బిరుదులు / రకరకాల వరాలు...

గలవారంటూ సొంత డబ్బాలు క్రైస్తవ బోధకుల్లో ఈ మధ్యకాలంలో మరీ ఎక్కువగా కన్పడుతున్నాయి. బేరీజు వేసి చూస్తే ఆయా సొంత డబ్బాలకు వారు అర్హులే కారన్నది తెలిసిపోతుంది. అయినా, క్రీస్తు చేయమన్న 'సేవ'(పని) కి అవి అవసరమా? మరెందుకు ఈ పనికిమాలిన పోకడలంటూ విశ్వాసులెందరో ప్రశ్నిస్తున్నారు. ఆ ప్రశ్నలకు అటువంటి వారేం జవాబివ్వగలరు? అట్టివారిని వీలున్నంతమట్టుకు సంప్రదించి జవాబులు రాబట్టేందుకు మా వంతు ప్రయత్నం మేం చేస్తాం. విషయాలను పాఠకులకు చేరవేస్తాం. - బ్రదర్ వైకెయార్

## ...ఇవా దేవుని సేవలు?!

**● చర్చి కడిగితే సేవ? ● చర్చిలో కుర్చీలు, చాపలు వేస్తే సేవ?**

**● వాల్‌పోస్టర్లు అంటిస్తే సేవ? ● మీటింగుల పాంప్లెట్స్ పంచడం సేవ?**

ఇలా సేవంటూ లేఖనాల్లో అవగాహనలేని వారిని, అమాయకుల్ని, యవ్వనస్థులైన స్త్రీలను, యువతను వాడుకొంటూ తమ పబ్బం గడుపుకుంటున్న పాస్టర్లు ఉండుట దౌర్భాగ్యం. పాస్టర్ల కుటుంబాల్లో పిల్లలు, స్త్రీలు, యవ్వనస్థులు మాత్రం ఆ సేవలు(?) చేయరు! వారికి ఆ సేవల ద్వారా లభించే ఫలితం అక్కర్లేదా అని ఆ యా సంఘటనలను, తద్వారా వీధుల్లో జరిగే చర్చలను చూస్తున్న, వింటున్న అనేకమంది బాధపడుతున్నారు. ఆ పాస్టర్లు చేస్తుంది లేఖనానుకూలమా అని ప్రశ్నిస్తున్నారు. దీనికి అటువంటి పాస్టర్లేం చెబుతారో మరి! - బ్రదర్ వైకెయార్

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. -ఎడిటర్

# అభిషేకము యొక్క పరిచయము



బిషప్.ఎం.ఎ.పాల్

"అవి అతిపరిశుద్ధమైనవిగా ఉండునట్లు వాటిని ప్రతిష్ఠింపవలెను. వాటిని తగులు ప్రతి వస్తువు ప్రతిష్ఠితమగును. మరియు అహరోనును అతని కుమారులును నాకు యాజకులై యుండునట్లు నీవు వారిని అభిషేకించి ప్రతిష్ఠింపవలెను" (నిర్గమ 30:29,30). కనుక అభిషేకమును గూర్చి అధ్యయనం కొరకు ముందుకు సాగుదాం.

అభిషేకము పొందుకొనవలెననుకుంటే క్రీస్తు శరీరమును సంఘములో నీ యొక్క స్థానమేమిటో తెలుసుకొని తీరాలి. "కాబట్టి, మీరు సమాధానమను బంధము చేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగిన వారై, ప్రేమతో ఒకనినొకడు సహించును, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణవినయముతోను సాత్వికముతోను నడచుకొనవలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను. శరీరమొక్కటే, ఆత్మయు ఒక్కడే; ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మమొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికిపైగా, ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు. అయితే మనలో ప్రతివానికిని క్రీస్తు అనుగ్రహించు వరము యొక్క పరిమాణము చొప్పున కృప ఇయ్యబడెను" (ఎఫెసీ 4:1-7). దేవుడు అనుగ్రహించిన కృపావరమును పొందుకొని సరిగ్గా ఉపయోగించుటకు అభ్యసించాలి. మరొక విషయమేమనగా ప్రేమయందు ఐక్యత కలిగి ఉండాలి. సంఘములో ఐక్యత కలిగియుండినట్లయితే అభిషేకము ఒకరినుండి మరొకరి మీదికి ప్రవహించుటను అనుభవించగలము. ఒకవేళ ఆ ఐక్యత లోపించినట్లయితే అభిషేకము ద్వారా దేవుడే నియమించిన స్థానమును కోల్పోవవచ్చును.

తలమీద ప్రోక్షింపబడిన ఆ అభిషేకతైలము ప్రతి అవయవమును తాకుతూ క్రిందివరకు పారుతున్న ఆ తైలము నీవుండవలసిన స్థానములో ఉన్నట్లయితే నీ మీద ప్రవహిస్తూ నీగుండా కూడా ప్రవహిస్తూ దేవుడు ఆయన పనిని తుదముట్టించుటకు ముందుగానే నీకప్పగింపబడిన పరిచర్యను తెలియజేస్తుంది. **"సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము! అది తలమీద పోయబడి అహరోను గడ్డము మీదుగా కారి అతని అంగీల అంచువరకు దిగజారిన పరిమళ తైలమువలె ఉండును. సీయోను కొండమీదికి దిగివచ్చు హెర్మోను మంచువలె ఉండును. ఆశీర్వాదమును శాశ్వతజీవమును అచ్చటనుండవలెనని యెహోవా సెలవిచ్చియున్నాడు"** – (కీర్తన 133:1-3).

1వ సమూయేలు గ్రంథం 16వ అధ్యాయములో దేవుని యొక్క అభిషేకము ఎలాగు నిరూపించబడెనో మూడు రకములుగా మూగ్గురు వ్యక్తుల జీవితాలలో చూడగలము.

మొదటిరకము వ్యక్తులు : వీరు నిపుణులు, నిష్ణాతులు, తలాంతులు కలిగిన వారు, విద్యాధికులు కానీ దేవునిచేత అభిషేకించబడిన వారు కారు. **"అప్పుడు యేసు – చూచుకొనుడి, పరిసయ్యులు సద్దూకయ్యులు అనువారి పులిసిన పిండిని గూర్చి జాగ్రత్తపడుడని వారితో చెప్పెను. కాగా వారు – మనము రొట్టెలు లేనందునగదా (ఈ మాట చెప్పెనని) తమలో తాము ఆలోచించుకొనుచుండిరి. యేసు ఇది ఎరిగి అల్పవిశ్వాసులారా – మన యొద్ద రొట్టెలు లేవని మీరెందుకు ఆలోచించుకొనుచున్నారు? మీరింకను గ్రహింపలేదా? అయిదు రొట్టెలు అయిదు వేలందికి పంచిపెట్టినపుడు అదియైనను, ఏడు రొట్టెలు నాలుగు వేలమందికి పంచిపెట్టినపుడు ఎన్ని గంపెళ్ళు ఎత్తితిరో అదియైనను మీకు జ్ఞాపకము లేదా?"** (మత్తయి 16:6-10). అభిషేకము లేకపోయినట్లయితే పరిచర్యలేనట్లే. అభిషేకించబడని వ్యక్తిని దేవుడు ఉపయోగించుకొనడు (దేవుని పరిచర్య కొరకు). యెష్షయి కుమారులలో ఒకడిని అభిషేకించుటకొరకు సమూయేలును దేవుడు పంపించాడు. అతని కుమారులలో ఏడుగురు అభిషేకించబడలేదు. సమూయేలును వారిలో ఎవ్వరిని అభిషేకించుటకు దేవుడు అనుమతించలేదు. సందేహము లేదు వీరు బలవంతులు, యుద్ధ నైపుణ్యము గలవారు. కాని అభిషేకించబడలేదు. ఎలియాబు నిష్ణాతుడే గాని అభిషేకించబడలేదు. **"వారు వచ్చినపుడు అతడు ఎలియాబును చూచి నిజముగా యెహోవా అభిషేకించువాడు ఆయన ఎదుట నిలిచియున్నాడని అనుకొనెను"** – (1 సమూయేలు 16:6).

రెండవ రకము వ్యక్తులు : వీరు సౌలు వలె గతాభిషేక అనుభవంగలవారు. సౌలు బలశాలి, ఇశ్రాయేలీయులందరిలో పొడగరి. శరీరసౌష్టవం గలవాడు. అంతేకాక యుద్ధ ప్రావీణ్యత గలవాడు. అయినప్పటికీ దేవుని చిత్తమునకు అవిధేయత చూపిన కారణాన దేవుడు అభిషేకించి తనకిచ్చిన స్థానాన్ని కోల్పోయాడు. ఇది చాలా విచారకరము. దేవుడిచ్చిన అధికారాన్ని, రాజ్యాన్ని మరియు రాజరికమును కూడా కోల్పోయాడు.

న్యాయాధిపతుల గ్రంథములో సంసోను అనే వ్యక్తిని చూడవచ్చు. ఫిలిష్తీయుల గుండెలను భయముగా మారిన వ్యక్తి (న్యా॥ 16:20). తన ప్రజలను విమోచించుటకు ఎన్నుకొనబడిన వ్యక్తి. అద్భుతమైన అభిషేకమును దేవుడు సంసోనుపై ఉంచాడు. ఇతడు కూడా ఆ అభిషేకమును కోల్పోయాడు. ఏ పని కొరకు ప్రత్యేకింపబడినాడో (నాజీరు చేయబడినాడో) దానినుండి తొలగింపబడినాడు. కంటి చూపును కోల్పోయాడు. శత్రువుల చేతిలో బానిసగా మారిపోయాడు. దేవుని ఆత్మ తననుండి వైదొలగిపోయాడన్న నిజాన్ని గ్రహించలేకపోయాడు.

మూడవ రకానికి చెందినవారు : వీరు దేవుని యొక్క సంకల్పము చొప్పున పిలువబడి ఆయన ప్రజలకొరకు, ఆయన ఉద్దేశ్యమును నెరవేర్చుటకు అభిషేకింపబడినవారు.

ఉదాహరణకు దావీదు : తన అన్నలవలె బలవంతులు గాని యుద్ధశూరుడు గానికాదు. ఒక చిన్న గొర్రెల మందను కాచుకొనే పని అప్పగింపబడిన బాలుడు. అయినప్పటికీ దేవుని యొక్క అభిషేకము తన జీవిత గమనాన్నే మార్చివేసింది. తన స్థానాన్ని తన గమ్యాన్ని కూడా మార్చివేసింది. దావీదును గూర్చి స్వయంగా దేవుడే సాక్ష్యన్నిస్తున్నాడు – (అపొ.కా. 13:23,24).

ఈ మూడు రకాలకు చెందినవారు కాక మరొక రకం వారున్నారు. వారెవరంటే దేవునిచేత అభిషేకించబడిన దైవజనులను శపించేవారు, అసహ్యించుకొనేవారు, వారిని అగౌరవపరచేవారు.

ఉదాహరణకు – గొల్యాతు ప్రఖ్యాతి గాంచిన యోధుడు. ఇశ్రాయేలు దేశమంతటిలో ఒక్కడు కూడా అతని ఎదుట నిలవజాలలేకపోయాడు. రాజైన సౌలుతో సహా. అయితే చిన్నవాడైన దావీదు మీద ఉన్న దేవుని యొక్క అభిషేకము యొక్క శక్తిని చనిపోయినంత వరకు కానలేకపోయాడు. కనుక దేవుని చేత అభిషేకించబడిన దైవజనుని గాని, అతనిపైనున్న అభిషేకాన్ని గాని తక్కువ అంచనా వేయకూడదు. చాలా జాగ్రత్త వహించాల్సి ఉంది. అభిషేకించబడిన దైవజనునిలోనుండి ప్రవహించు అభిషేకం విషయంలో ఎంత జాగురూకత కలిగియుండాలో ఈ లేఖనాల పరిశోధన ఆదారంగా మనం గ్రహించాలి.







◆ రెండు గంటల నిడివి ఉన్న సినిమాకి 10,800 అడుగుల ఫిల్మ్ అవసరం.

◆ ఒక పౌండు చీజ్ తయారుచేయటానికి పది పౌండ్ల పాలు అవసరం.

◆ పాకే వయసులో చిన్న పిల్లలు ఇల్లంతా పాకుతుంటారు కదా. అలా వాళ్లు పాకే దూరం రోజుకు రెండువందల మీటర్లు ఉంటుందట.

◆ బకింగ్‌హాం ప్యాలెస్‌ను నాలుగో విలియం అమ్మకాలకి పెడితే కొనడానికి ఎవరూ ముందుకు రాలేదు.

◆ కొన్ని రకాల పెన్సిళ్ల చివర రబ్బరును పట్టి ఉంచడానికి ఒక మెటల్‌బాండ్ ఉంటుంది. దాన్ని 'ఫెర్రూల్' అంటారు.





◆ స్టాచ్యూ ఆఫ్ లిబర్టీకి పాదరక్షలు తొడగాలన్న ఆలోచనేమైనా మీకొస్తే 879 నెంబరు సైజు చెప్పులు కొనాల్సి ఉంటుంది.

◆ షేక్స్పియర్ కూతురుకు చదువురాదనే విషయం చాలా మందికి తెలియదు. గొప్ప నాటక రచయితగా, సాహితీవేత్తగా పేరు సంపాదించుకున్న ఆయన కూతురు చదువుకోకపోవడం ఒక విచిత్రమే.

◆ ప్రపంచంలోని బంగారపు గనుల్లో ఇరవై శాతం దక్షిణాఫ్రికాలోనే ఉన్నాయి.

◆ ఉడుతలు నేలమీద పరుగెత్తినదానికంటే వేగంగా చెట్లు ఎక్కగలవు.

◆ ఈజిప్టు రాణి క్లియోపాత్రా గ్రీసు దేశస్థురాలు.

◆ రెయిన్‌డీర్ పాలల్లో ఆవుపాలలోకంటే ఎక్కువ కొవ్వు ఉంటుంది.

◆ మానవాళి పండించిన అతి ప్రాచీన కూరగాయ బఠానీ.

◆ భూమ్మీది మొత్తం జలరాశిలో శుభ్రమైన నీరు రెండుశాతాన్ని మించదు.

◆ ప్రముఖ తత్వవేత్త కార్ల్‌మార్క్స్ 'న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్'కు కొంతకాలం విలేఖరిగా పనిచేశారు.

◆ ఉష్టపక్షి కన్ను దాని మెదడు కంటే పెద్దదిగా ఉంటుంది.

◆ యూరప్‌లో ఒకప్పుడు సిఫిలిస్ వ్యాధిని గ్రేట్‌పాక్స్‌గా వ్యవహరించేవారు.

◆ పొద్దున్నే మెలకువ వచ్చీరాని స్థితిని ఆంగ్లంలో 'డైసేనియా' అంటారు.

◆ తమకు బాగా సుపరిచితులైన వారి ముఖాల్నే గుర్తుపట్టలేని స్థితిని 'ప్రోసోపాగ్నోసియా' అంటారు. ఈ వ్యాధికి గురైనవారు ఒక్కోసారి అద్దంలో చూసుకున్నప్పుడు తమ ముఖాన్ని తామే గుర్తుపట్టలేరు.

◆ మొదటి ఎలిజబెత్ రాణి గులాబీలను చూస్తే భయపడేది. ఇది అంతోఫోబియా వ్యాధి.



◆ పాఠశాలల్లో బ్లాక్‌బోర్డు ఉపయోగించి బోధించటం 1714లో ప్రారంభమైంది.

◆ మనం నోటితో గాలి పీల్చుకోగలం. కానీ గుర్రాలు అలా పీల్చుకోలేవు.

◆ రోమన్ చక్రవర్తి కలిగ్యులా తన రాజ్యంలోని దేవతల విగ్రహాల తలలు తీసేసి వాటిని తన రూపంలోని తల భాగాలతో భర్తీచేశాడు.



# పెండ్లివిందు



శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్
నెల్లిమర్ల, విజయనగరం.

అంగరంగ వైభోగం ఆ పెండ్లిఇంట
అత్యుత్సాహం అతిథులందరిలో
అతి సుందరం అతిమనోహరం ఆ పెండ్లి జంట
చూచేవారికి కన్నులపంట
అన్నింట ఘనమైనది కళ్యాణం, కమనీయం
పిల్లగాంద్ర కేరింతలో ప్రక్క
గానాబజానాల సందడో ప్రక్క
షడ్రసోపేతములైన రుచుల ఘుమఘుమలు
అతిగ ఆదరించేవారి భుక్తాయాసం
క్రీస్తు ప్రభువులవారికి సైతం అదిందా ఆహ్వానం
శిష్యబృందముతో తరలివచ్చిరి ఆ కానాఊపిరికి
ఉల్లాస భరితం అందరి మనసులు
ఆ శుభ ఘడియలో విందు మధ్యలో ఓ కలకలంరేగింది
ద్రాక్షరసం అడుగంటి పోయింది
యజమాని వదనం చిన్నబోయె
అతిథిమర్యాదలకు అవరోధం
అంత జనని మరియమ్మ మదిలోమెలిందో చిరు ఆశ
కువమారుడేసుకు విషయం చెబితేచాలనుకుంది
దైవకుమారుడున్నచోట లోటేమిటి? అనుకున్నదేమో!
తడవు చేయక చెప్పనే చెప్పింది తనయునికి
నమ్మకమే ఆమె మనో ధైర్యం
తన సమయం ఇంకా ఆసన్నంకాలేదు అన్న తనయుని మాట
మనసుకు ఊరటకల్గింది
సమయం రానే వచ్చింది
ఖాలియైన రాతి పీపాలన్ని నీటితో నింపమనియె
ఉత్కంట నెలకొంది ఆ సమయాన
ఓ మహత్తు జరిగిందా సమయాన
నీటితో నింపిన పీపాలన్ని రుచ్యమైన ద్రాక్షారసంతో నిండసాగె
పాఠకా! నీవుసైతం, నేను సైతం
ప్రభుని వాక్కులోని మాధుర్యం చవిచూడాలంటే
క్రీస్తుతోడి అన్యోన్యతలో పరిపూర్ణంగాసాగాలి
అప్పుడే కోకొల్లలుగా ఆధ్యాత్మిక దీవెనలు పొంగి పొరలుతాయి
పావనుడేసుని చెంతకు చేరి విన్నపాలు విన్నవించుకుందామా!

# ప్రార్థనల్లో ప్రసంగాలు!

## దేవునికే బోధలు చేస్తున్న ప్రార్థనా వీరులు!

ఈ జాఢ్యం ఎవరు మొదలుపెట్టారోగాని చాలా బలంగా పాకింది. ప్రార్థన అనేసరికి ఇక దేవునికి భయం మొదలైయ్యే విధాన భయంకరంగా ప్రార్థనలు చేస్తారు. దేవుడు ఎంతో శ్రమపడి కొన్ని వందల యేండ్లుగా వ్రాయించి, భద్రపరచి మన చేతికి బైబిల్ రూపంలో ఇస్తే... ఆ బైబిల్లో ఉన్న మాటలను దేవునికే గుర్తుచేస్తూ ఖండితంగా ప్రార్థనలు జరిగిస్తారు. ప్రార్థన చేయించుకుంటున్నవారు ఎలాంటివారో పూర్తిగా తెలుసుకోకుండా అబ్రహాము, దావీదును దీవించినట్లు సమృద్ధిగా దీవించమంటూ ఆర్డర్లు వేసేస్తుంటారు. ఇది ఎంత దౌర్భాగ్యం. అబ్రహాము దావీదులు జీవించిన జీవితం ప్రార్థనలు చేయించుకుంటున్నవారు జీవించారా లేదా అని కనీసం ఆలోచించరు. వీరేం ప్రార్థనావీరులు? వీరికి దేవుడు అర్థమయ్యారా? మనకు రక్షణ యేసుక్రీస్తు ద్వారా వచ్చింది కదా. యేసుక్రీస్తు జీవించినట్లు వీరూ జీవించేట్లు అనుగ్రహించు ప్రభువా అని చేయెచ్చుకదా! చేయరు. ఎందుకంటే యేసుక్రీస్తు తన జీవితంలో ఎప్పుడూ ధనవంతుడిగా గాని, ఈలోక రాజుగా గాని చలామణీ కాలేదు. అయ్యేందుకు ప్రయత్నించనూలేదు. మన నిమిత్తం అనేక శ్రమలను, బాధలను అనుభవించారు. ఒకవేళ అలా చేస్తే వారు వీరికి చేయి తడపరన్న భయం. ఇది దేవునికి అనుకూలమైనదికాదు. దేవుని ద్వారా నడిపింపబడినవారు ఒక్కొక్కరు ఒక్కోలా బ్రతికారు. దేవుడు కూడా అదే కోరుకుంటారు. ఒకరిని అనుకరించే వారిని దేవుడు ఉపేక్షించరు. అలాంటప్పుడు వీరు చేస్తున్న ప్రార్థనలు ఇంకేం నెరవేరుతాయి. ఒకసారి ఆలోచించండి. దేవునిలో ఎవరి జీవితాలు వారివి. ఎవరికి వారే ప్రత్యేకులు. ఆ జీవితంలో ఎదుగుటకు సహాయమడగాలే గాని ఇలా ఒకరితో పోల్చుకుంటూ మేము అలానే అయిపోవాలని ప్రార్థనలు చేయుట దేవునికి వ్యతిరేకం. ఒకవేళ చేసినా అలా అవరు సరికదా ఉన్నవాటిని దేవుడు తీసేస్తారు. ఇది గుర్తించి ఇకనైనా ఈ జాఢ్యాన్ని వీడాలని కోరుకుంటూ....

– ప్రేమతో వై.ఎల్. రవిరాజు

# టి వి బోధకుల్లారా..!

విశ్వాసుల్ని కనీసం ప్రార్థనైనా చేసుకోనివ్వరా?! మీకు చెబితే అదీ మీరే చేసేస్తారా? వారి గొంతును చనిపోయేవరకు దేవునికి వినబడనివ్వరా? యేసు తన శిష్యులకు ప్రార్థన నేర్పారన్నది మరిచారా? మిమ్మల్నే గ్రుడ్డిగా నమ్మే విశ్వాసులకు ప్రార్థన చేసుకోమని ఇంకెప్పుడు చెబుతారు? అలా చెబితే మీ ఆదాయం పోతుందన్న వ్యాపారాత్మక ధోరణి మీచే అలా చెప్పనివ్వట్లేదా?

– బ్రదర్ వైకెయార్ (మరింత విశ్లేషణ వచ్చే పేపర్లో)

**పరిశుద్ధాత్మన్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? బైబిల్లో "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమో బ్రదర్ వైకెయార్ రాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తారు ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం - వాక్యాసక్తిపరులు, తెలుగు రాష్ట్రాలు.**

# చాకిరేవు

**-ఎడిటర్**



# ప్రార్థనంటే విలువుందా?

**సిగ్గుపడక 'రాజులయెదుట' 'నీ శాసనములను' గూర్చి నేను మాటలాడెదను. ★**

ఇప్పటి దినాల్లో అనేకులు కేవలం తమ తమ జీవితాలు 'లోకంలో' ఆనందంగా గడుపుటకు అవసరమయ్యే వాటి కొరకే ప్రార్థిస్తున్నట్లు చూస్తుంటాం! ప్రార్థన అందరూ చేయాల్సిందే. ప్రార్థనను గూర్చి క్రైస్తవలోకంలో ఒకమాట తరచూ వినబడుతుంది. అదేమంటే... ఒకరు ఇంకొరని తమకై ప్రార్థించమని చెబితే దానికి అర్థం ఏదో ఒక విధంగా సహాయం చేయాలనట! ప్రార్థించమని అడుగుటంటే కేవలం సహాయం చేయమని అర్థించుటేనట! అదే నిజమైతే అటువంటి ఉద్దేశం గలవారి ఆశను దేవుడు తీరుస్తాడా? సహాయం పొందుట కొరకు ప్రార్థనను అడ్డుపెట్టుకోవచ్చా?

**సహోదరులారా మా కొరకు ప్రార్థన చేయుడి. ★**

అంటే సహకరించండని పరోక్షంగా చెప్పుటేనని క్రైస్తవలోకంలో అత్యధిక మిషనరీల భావన. సహకారం కోసం ప్రార్థనను అడ్డుపెట్టుకొన్నవారు ప్రార్థనాశక్తిని ఎరుగనివారే! ప్రార్థనంటే దేవునితో మాట్లాడుటని క్రైస్తవ పెద్దలెందరో చెప్తుంటారు.

దేవునితో మాట్లాడు అవకాశం మనకు ప్రార్థనిస్తే ఆ అవకాశాన్ని ఆశాశ్వతమైన ఈ లోక సంబంధమైన వాటిని అడుగుటకు వాడుకోవచ్చా?! ఒక వేళ అడిగారనుకోండి వాటిని దేవుడిస్తే వాటిని అనుభవించుటకు మన శరీరారోగ్యం బాగుండాలి కదా! అప్పటివరకు జీవించి ఉండాలి కదా? లోకానికి సంబంధించినవి మనం చేసుకొన్నవి. వాటిని మనం సంపాదించిన దనంతో కూర్చుకోవచ్చు. వాటికంటే మంచి వాటినీ కొనుక్కోవచ్చు. కాని శరీరానికి సంబంధించిన ఆరోగ్యాన్ని, కుటుంబ సంక్షేమాన్ని ఎవరిస్తారు? దేవుడేకదా. శరీరానికి సంబంధించి ఏ రుగ్మత వచ్చినా ధనంతో బాగుచేసు కోగలమనకొనుట కేవలం అమాయకత్వం మాత్రమే. అదే నిజమైతే ఈ లోకంలో ధనవంతులెవరూ అనారోగ్యంతో ఉండరు, చావుకులోనవరు. కాబట్టి మన వల్ల కానివాటిని అనగా మానవులకు అసాధ్యమైన వాటికొరకు దేవుని వేడాలి. అతి స్వల్ప విషయాలనకొరకు ఎదుటి వారిని ప్రార్థించమని అడుగుతూ వారికి లోకువ కారాదు. అత్యున్నతమైన దేవునితో మాట్లాడునప్పుడు మనం కోరేది అత్యున్నతంగానే ఉండాలని గుర్తుంచుకొనుట అవశ్యం. ఉదాహరణగా వీధికాలువకు గట్టుకట్టించమని మనతో ముఖాముఖిగా మాట్లాడుటకు అవకాశమిచ్చిన ముఖ్యమంత్రిని అడుగుతామా? అడగలేముకదా. వీధికాలువలను గూర్చి వార్డు మెంబర్లను అడగాలి. అలాగే పనిని బట్టి మనమడిగే నాయకుల స్థాయి మారుతుంది. ఇప్పుడైనా ఆలోచించండి! అందరికి అధికారి, పరిపాలకుడైన ప్రభువును అడిగేది ఎట్టి విధమైనదిగా ఉండాలో! మా కొరకు ప్రార్థించండి అని ఒకరి కొకరు 'ఫ్యాషను'గా చెప్పుకొనుట అత్యంత బాధాకరమని దేవుని మనసెరిగిన క్రైస్తవ పెద్దలెందరో అభిప్రాయపడుతున్నారు. వారి మాటల్లో గల ఆవేదనే నేను మీకీ శీర్షిక వ్రాయుటకు అవకాశం కల్పించింది. ప్రార్థించండి! అని ఇకపై ఎవరూ ఏదో మామూలుగా అనరాదని వారభిప్రాయమే కాదుగాని నా అభిప్రాయం కూడా. వారి మాటల్లో నాకైతే ఎంతో నిజం కనబడుతోంది. మీకెలా అన్పిస్తుందో మాకు వ్రాయండి. అనేకుల అభిప్రాయాలు మరెందరో ప్రభువునెరుగుటకు మేలు చేస్తాయని మా నమ్మకం. మనం కోరేవి దేవుని దృష్టిలో గొప్పవిగా కనబడాలి. అవి దైవోద్దేశాన్ని నెరవేర్చునవై ఉండాలి. మన ఉద్దేశాలను నేరవేర్చుకొనుటకు కోరేకోర్కెలు దేవుడెప్పటికి తీరుస్తాడో చెప్పలేం. ఆయన చిత్త ప్రకారం మనమేది అడిగినా అది వెంటనే నెరవేర్చే దేవునినే మనం కలిగియున్నామని ఎల్లప్పుడు గుర్తుంచుకోండి. ఆయనకు మనం పిల్లలం. పిల్లలకోర్కె తీర్చుట తండ్రికిష్టమే. కాబట్టి మనకోరే కోరిక వల్ల వచ్చినవేవైనా మనల్ని దేవునికి దూరం చేస్తాయెమోనని జాగ్రత్తగా చూచుకోవాలి. దేవునిని, ఆయనను ఆనందింపజేసే విధంగాను, దేవుని పనులు నెరవేర్చుటకు ఉపయో గకరమైనవిగాను ఉన్నవాటిని మనం కోరితే దేవుడు తప్పక అనుగ్రహిస్తారు.అది తెలిసినా మనలో కొందరు ఎన్నాళ్ళనుండో ప్రార్థిస్తూ అడుగుతున్ననూ పొందని వారుగానే కనబడతారు. ఇంకొందరు గొప్పగా ప్రార్థిస్తామని చెప్తుంటారు. ప్రార్థనకే అధిక సమయం వెచ్చిస్తామని చెప్పువారును గలరు. కాని వారి ప్రార్థనలకు జవాబులేదంటుంటారు. అంటే వారి కోర్కెకలు తీరుట లేదని గ్రహించవచ్చు. ఎందుకిలా జరుగుతుందని వారికై వారు ఆలోచించుకోవాలి. అంతగా మేము ప్రార్థిస్తున్నను శ్రమలెందుకు వస్తున్నాయని అట్టి వారు ఆలోచించుకోవాలి. వీరిలో మరికొందరైతే దేవుని పనులు చేస్తున్నామని చెప్తుంటారు. అంటే ధర్మాలు, సహాయాలు, రోగులకొరకు సహాయం, దేవునికే ఆలయాలు, అన్నదానాలు మొదలగు నవన్నమాట! అయినను వారి క్రియలు వారిని అనేక సార్లు కాపాడలేక పోవుటను చూస్తుంటాం. అటువంటివారు ఒకటి ఆలోచించాలి. దేవుని పనులంటే అవేనా? అవే అయితే అటువంటి పనులు క్రైస్తవేతరులెందరో చేస్తున్నారు. వారికి వీరికి తేడాఏంటి? వారికి బైబిలు లేదు. యేసుక్రీస్తునెరుగరు. తేడా ఇరువురి మధ్య బైబిలు కనబడుతుంది. తద్వారా క్రైస్తవులు యేసుక్రీస్తుని తెలుసుకుంటుంటారు. తెలుసుకుంటున్న వీరు క్రీస్తు పనులు సంపూర్తి చేయాలికదా. చెయ్యాలంటే క్రీస్తు ఏమి చేయయ్యమన్నారని గ్రహిస్తే... సర్వలోకానికి వెళ్ళి సువార్త చెయ్యమన్నారు. అందువల్ల మన బ్రతుకుకాలంలో క్రీస్తుసువార్త మనకందుబాటు లో ఉన్నలోక భాగంలో ప్రకటించాలి. అందులో భాగమే అనాథలను విదవంద్రులను ఆదరించుట. దేశాధికారులను నాయకులను గౌరవించుట. దేశసార్వభౌమత్వాన్ని కాపాడుట. దేశాభివృద్ధిలో పాలుపంచుకొనుట. తద్వారానే క్రైస్తవులకున్న ప్రేమను లోకానికి కనబర్చగలం. అట్టి ప్రేమ మనకు కేవలం యేసుక్రీస్తును నమ్మి అనుసరించుటవల్ల మాత్రమే లభించిందని లోకానికి సాక్ష్యంగా మన జీవితం సాగాలి. మనం లోకంలో క్రీస్తుకు సాక్షులం. మనకుంటుం బాలతో సహదేవుని మహిమ పరచాలి. అటువంటి ప్రేమ మనం కుటుంబాలతో సహా కలిగివుంటే మనమేమి అడిగినను మనయందు మహిమ పొందుటకు ఆయన నెరవేర్చును. మన తప్పులను అనుక్షణం క్షమిస్తూ సరిచేస్తూ మనల్ని లోకానికి ఘనంగా చూపే దేవున్నే మనం కలిగున్నాం. మనమలా జీవిస్తూ ప్రార్థిస్తాద్దాం! ప్రార్థనకు జవాబు వెంటనే పొందుదాం!! మా కొరకు ప్రార్థించండి! అని ఎదుటివారిని అడిగినవారు వారి కొరకు ప్రార్థిస్తున్నారా అన్నది ఎవరికి వారు చూసుకోవాలి. ప్రార్థించనున్నప్పుడు కొన్ని అక్కరలు చెబుతారు. వారికోసం ఎదుటివారు ప్రార్థిస్తే వీరి అక్కరులు తీరుతాయని నమ్మకం. వీరి అక్కరలు తీరితే వీరు అన్ని విధాలా అభివృద్ధి పొందితే ఎదుటివారు వీరికి కనబడ్తారా అన్నదీ ఓ ప్రశ్నే. క్రైస్తవులలా ఉండరాదు. ఒకరి బాగుకోసం ఇకరు 'మనస్ఫూర్తిగా' ప్రార్థించువారే క్రీస్తు మనసెరిగినవారు. అపుడే మన బ్రతుకుల్లో దైవశక్తితో అద్భుతాలు చూస్తాం. అనేకులకు కనబర్చుతాం. అందరము సమృద్ధిగా ఉంటూ ఏకాత్మ కలిగినవారమవుతాం. ప్రార్థనలవల్ల మనకు ఏమి లభించినా అది ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించుటకు ఉపయోగించాలి. అపుడే మనము, మనకుటుంబాలు బహు ఆశీర్వాదానికి లోనై 'మహిమ' పరచబడతాయి. అట్టి ఆశీర్వాదం పొందుటకైనా మన కున్నదాంట్లోనే 'ప్రభువు వాక్యముశీఘ్రముగా వ్యాపించుటకు సహకరిద్దాం. దేవుని లేఖనాన్ని నెరవేరుద్దాం.'

**తుదకు సహోదరులారా! మీలో జరుగుచున్న ప్రకారము ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును మేము మూర్ఖులైన దుష్టమనుష్యుల చేతిలో నుండి తప్పింపబడు నిమిత్తమును మాకొరకు ప్రార్థించుడి. ★**



# జనవరి...నాడు!

## History...'JANUARY'!

**01 జనవరి**
- ❖ క్రీ.పూ. 45 లో జూలియన్ క్యాలెండర్ అమల్లోకి వచ్చింది.
- ❖ క్రీ.శ. 404లో రోమ్‌లో ఆఖరి గ్లాడియేటర్ పోరాటం జరిగింది.

**02 జనవరి**
- ❖ క్రీ.శ. 1757లో బెంగాల్‌పై దండెత్తిన రాబర్ట్‌క్లైన్ నవాబు సిరాజుద్దౌలాను ఓడించి కోల్‌కతను ఆక్రమించుకున్నారు.

**03 జనవరి**
- ❖ క్రీ.శ. 1496లో లియొనార్డో డావిన్సీ ఎగిరే యంత్రాన్ని ప్రయోగించి విఫలమయ్యాడు.

**04 జనవరి**
- ❖ క్రీ.శ. గురుత్వాకర్షణ శక్తి గురించి ప్రపంచానికి తెలియజెప్పిన ప్రముఖ శాస్త్రవేత్త ఐజాక్ న్యూటన్ జన్మదినం.

**06 జనవరి**
- ❖ క్రీ.శ. 1847లో సుప్రసిద్ధ వాగ్గేయకారుడు త్యాగయ్య అస్తమయం.

**08 జనవరి**
- ❖ క్రీ.శ. 1025లో సుల్తాన్ మహ్మద్ ఘజనీ సోమనాథ్ దేవాలయాన్ని దోచుకొని నేలమట్టం చేయించాడు. స్వయంగా తానే ఆలయంలోని జ్యోతిర్లింగాన్ని ధ్వంసం చేశాడు.

**09 జనవరి**
- ❖ క్రీ.శ. 1922లో నోబెల్ బహుమతి గ్రహీత హరగోవిందఖురానా జననం. నేటికీ ఆయన మస్సాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు.

**12 జనవరి**
- ❖ క్రీ.శ.1863లో వివేకానందుడి జన్మదినం. ఈరోజును మన దేశంలో 'జాతీయ యువజన దినోత్సవం (నేషనల్ యూత్ డే) గా జరుపుకొంటాం. వివేకానందుడి అసలు పేరు నరేంద్రనాథ దత్తు.

**13 జనవరి**
- ❖ క్రీ.శ. 1879లో సుమారు 160 దేశాల్లో 40 వేల శాఖలతో అలరారుతున్న 'లయన్స్‌క్లబ్' స్థాపకుడు మెల్విన్‌జోన్స్ (అమెరికా) జన్మదినం. 1917 అక్టోబర్‌లో ఆయన తన మిత్రులతో కలసి లయన్స్ క్లబ్‌ను స్థాపించారు.
- ❖ క్రీ.శ. 1915లో ఇటలీలో సంభవించిన భూకంపం 30వేల మంది మరణించారు.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
16-31 జనవరి 2016

# అసహనము



**డా.జాయ్ చెరియన్**
**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్**
రాం నగర్, (హైద్రాబాద్)

**'ఓర్పు'** అనేది ఆత్మ ఫలములలో ఒకటి. ప్రతి విశ్వాసి 'ఓర్పు' అనే సుగుణము కలిగి యుండాలి. దీర్ఘ శాంతము, సహనము ఓర్పునకు పర్యాయ పదములు. నీవు పరిశుద్ధాత్మతో నింప బడినప్పుడు 'ఓర్పు' అనే ఆత్మఫలమును పొందుతావు. జీవిత ములోని శ్రమలు ఎదుర్కొనడానికి ఓర్పు కావాలంటే సిలువలో వ్రేలాడుతున్న యేసయ్యను తలంచుకోవాలి. సిలువలో వ్రేలాడుతూ కూడ పాపాత్ములు తనకు వ్యతిరేకముగా చేసిన తిరుగుబాటు అంతటిని ఓర్చుకొనిన ఆయనను తలంచుకోవాలి.

**'మీరు అలసట పడకయు మీ ప్రాణములు విసుకకము ఉండునట్లు, పాపాత్ములు తనకు వ్యతిరేకముగ చేసిన తిరస్కారమంతయు ఓర్చుకొనిన ఆయనను తలంచుకొనుడి.'** – హెబ్రీ 12:3

క్రీ.పూ. దాదాపు 700 సంవత్సరాల క్రితమే యెషయా ప్రవక్త ఆయన సిలువ మరణమును గూర్చి ప్రవచించాడు.

**'మనమందరము గొఱ్ఱెలవలె త్రోవ తప్పిపోతిమి మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను యెహోవా మన యందరి దోషమును అతనిమీద మోపెను. అతడు దౌర్జన్యము నొందెను బాధింపబడినను అతడు నోరు తెరవలేదు వధకు తేబడు గొఱ్ఱెపిల్లయు బొచ్చు కత్తిరించువాని యెదుట గొఱ్ఱెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరువలేదు. అన్యాయపు తీర్పునొందినవాడై అతడు కొనిపోబడెను.'** – యెషయా 53:6-8

ప్రభువును నిందించారు, హింసించారు, అన్యాయపు తీర్పు తీర్చారు, పిడిగుద్దులు గుద్దారు. ముఖము మీద ఉమ్మివేశారు. ఆకాశమునకు భూమికి మధ్యలో మండుటెండలో సిలువలో వ్రేలాడుతున్నాడు. తలపై ముళ్ల కిరీటము, దేహమంతా రక్తసిక్తమైయుంది. కాళ్లు చేతులలో మేకులు దిగగొట్టారు. సిలువలో చిత్రహింసలు అనుభవిస్తూ కూడ దూషించువారిని బదులు దూషింపలేదు. బాధింపబడినను నోరు తెరువలేదు. యేసు ప్రభువు సిలువలో చూపిన ఆ దీర్ఘశాంతమును నీవు కలిగియుండాలి. శ్రమపడుతూ కూడ తన సమాధానము కోల్పోలేదు. నీ జీవితములో ఇట్టి సహనము కలిగియుండాలి. ఆ ప్రభువునే మాదిరిగా ఉంచుకొని ముందుకు సాగాలి.

**'ఓర్పు గొప్ప ద్రోహకార్యములు జరుగకుండ చేయును.'** – ప్రసంగి 10:4

**'మీరు మీ ఓర్పుచేత మీ ప్రాణములను దక్కించుకొందురు.'** – లూకా 21:19

కుటుంబములో సమస్యలు ఎదురయినప్పుడు వాటిని ఎదుర్కొనే శక్తిలేక శ్రమలు సహించే ఓర్పులేక చాలామంది ఆత్మహత్యలు చేసికుంటారు. ఓర్పు లేనందుకే లోకములో ద్రోహకార్యములు జరుగుతున్నాయి. దుర్మార్గుడైన భర్తను ఓర్చుకొనే శక్తి భార్యకుండదు;

గయ్యాళియైన భార్యను ఓర్చుకొనే శక్తి భర్తకు ఉండదు. కలిసియుండలేక విడిపోతారు. కుటుంబములు విచ్ఛిన్నమవకుండ పాడవకుండ ఉండాలంటే ఓర్పు ఎంతో అవసరము. దైవ భయముతో ప్రార్థనతో ఓర్పుతో నేర్పుతో కుటుంబమును ముందుకు నడిపించాలి. అట్టి కుటుంబములు దేవుని దీవెనలు పొందుతాయి. దేవుని దివ్యమైన సమాధానము ఆయన సన్నిధిని కుటుంబములో ఉంటుంది.

**'నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానావిధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అనూనాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి.'** – యాకోబు 1:2,3.

శ్రమలు, శోధనలు సహించడము ద్వారా ఓర్పు అనే గొప్ప ఆత్మఫలమును పొందుతావు. కావున మీరు శోధనలో పడునప్పుడు అది మీ విశ్వాసమును పరీక్షిస్తుందని గ్రహించి అది మహానందమని యెంచుకోవాలని యాకోబు భక్తుడు సెలవిస్తున్నాడు. మీరు సంపూర్ణులు ఏ విషయములో కొదువలేని వారుగా ఉంటునట్లు ఓర్పు తన క్రియను కొనసాగిస్తుంది. యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (యు.పి.ఎఫ్) సంఘము ఆరంభించి 21 సంవత్సరాలు పూర్తి అయిందంటే, సంఘము ఇంతగా అభివృద్ధి పొందిందంటే ఏదో పుట్టగొడుగులా అప్పటికి అప్పుడు పుట్టుకొచ్చింది కాదు. దీని వెనుక ఎంతో ఓర్పు సహనము ఉంది. ఎన్నో నిందలు, అవమానములు, వ్యతిరేకత అనుభవించాను. శారీరకముగా, మానసికముగా వేదనపడ్డాను. శ్రమపడినందుకే ఈ రోజు ఇంత గొప్ప ఆత్మలపంటను చూడగలుగుతున్నాము.

కార్యసాధనకు ఓర్పు ఎంతో అవసరము. కోడిగ్రుడ్డు 21 రోజులు ఓర్చుకుంటే పిల్ల అవుతుంది. ఓర్చుకుంటే ఓరుగల్లు పట్టణము నీదవుతుందని అంటారు. శోధనలు శ్రమలు ఎదురైనప్పుడు భయపడి పారిపోవడము సరి కాదు. మీ ప్రాణము అలసట పడకయు విసుకకయు ఉండునట్లు ప్రభువును తలంచుకోవాలి. ప్రభువు ఆనాడు సిలువలో తన ఓర్పును కోల్పోతే ఈనాడు మనకు రక్షణ ఉండేది కాదు. ఆయన బాధింపబడినను నోరు తెరువలేదు. కొందరు స్త్రీలకు ఓర్పులేక చిన్న చిన్న గొడవలకే కుటుంబము విడచి పుట్టింటికి వెళ్లిపోతారు. కాని అక్కడ నీకు అవమానమే ఎదురవుతుంది. నీ కుటుంబము ఆశీర్వదింపబడాలంటే నిన్ను నీవు తగ్గించుకొని ఓర్పు కలిగియుండాలి. శ్రమలు సహిస్తు విశ్వాసముతో ప్రార్థించినప్పుడు దేవుడు తప్పక నిన్ను కనికరించి నీ కుటుంబమును ఆశీర్వదిస్తాడు. శ్రమలో నీకు తోడైయుండి ఆ శ్రమలో నుండి విడిపిస్తాడు. అందుకే శ్రమలయందు ఆనందించడము నేర్చుకోవాలి.

**'అంతే కాదు; శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందు అతిశయపడుదము.'** – రోమా 5:3,4.

కొందరికి ఓర్పులేక తొందరగా కోపగిస్తారు. కాని పరిశుద్ధ గ్రంథములో **'ప్రతి మనుష్యుడు వినుటకు వేగిరపడువాడును, మాటలాడుటకు నిదానించువాడును, కోపించుటకు నిదానించువాడునై యుండవలెను.'** (యాకోబు 1:19) అని ఉంది.

కొందరికి ఎప్పుడు చూసినా హడావుడి తొందరపాటే, వివేచింపక మాట్లాడేస్తారు. మనము విశ్వాసులుగా ప్రతి విషయము ఓపికగా వినాలి. నిదానముగా ఆలోచించి మాట్లాడాలి. నిదానమే ప్రధానము అని పెద్దలంటారు. దహదారులపై కూడ 'నిదానమే ప్రధానము' అనే బోర్డులు కన్పిస్తాయి. మనము మనకు ముందున్న ప్రవక్తలను, వారి శ్రమనుభవమును, వారు చూపిన ఓపికను మాదిరిగా పెట్టుకోవాలి.

**'సహోదరులారా, ప్రభువు రాకడవరకు ఓపిక కలిగియుండుడి; చూడుడి; వ్యవసాయకుడు తొలకరి వర్షమును కడవరి వర్షమును సమకూడు వరకు విలువైన భూఫలము నిమిత్తము ఓపికతో కాచుకొనుచు దాని కొరకు కనిపెట్టును గదా. ప్రభువు రాక సమీపించుచున్నది గనుక మీరును ఓపిక కలిగియుండుడి, మీ హృదయములను స్థిరపరచుకొనుడి. సహోదరులారా, మీరు తీర్పు పొందకుండు నిమిత్తము ఒకనిమీదనొకడు సణగకుడి; ఇదిగో న్యాయాధిపతి వాకిట నిలిచియున్నాడు. నా సహోదరులారా, ప్రభువు నామమున బోధించిన ప్రవక్తలను, శ్రమానుభవమునకును ఓపికకును మాదిరిగా పెట్టుకొనుడి. సహించినవారిని ధన్యులనుకొనుచున్నాము గదా? మీరు యోబు యొక్క సహనమును గూర్చి వింటిరి. ఆయన ఎంతో జాలియు కనికరమును గలవాడని మీరు తెలిసికొనియున్నారు.'** – యాకోబు 5:7-11

వ్యవసాయకుడు విత్తనము వేసి పంటకొరకు ఓపికతో ఎదురుచూస్తాడు. ఆలాగుననే విశ్వాసి దేవుని కార్యముల నెరవేర్పుకొరకు, ప్రార్థనకు జవాబు పొందడానికి ఓపికతో కనిపెట్టాలి. యోబు అన్ని శ్రమలనుభవించినా తన సహనమును విశ్వాసమును కోల్పోలేదు. ఎప్పుడూ దేవుని దూషించలేదు. దేవుని గూర్చి యుక్తమైన మాటలు మాట్లాడాడు. దేవుడు యోబును రెండంతలుగా ఆశీర్వదించాడు. కోల్పోయిన ప్రతిది రెండంతలుగా పొందాడు.

శ్రమలు సహించడము ద్వారా లభించే ఆశీర్వాదములలో ఒకటి ఓర్పు. ఒక యౌవనస్థుడు పాస్టర్‌గారి దగ్గరకు వెళ్లి ఓర్పు పొందునట్లు నా కొరకు ప్రార్థించమన్నాడట. అయితే ఆ పాస్టర్‌గారు అతనికి శ్రమలు దయచేయుమని ప్రార్థించాడు. నేను ఓర్పు కొరకు ప్రార్థించమంటే మీరు శ్రమలు కలుగాలని ప్రార్థించారెందుకు? అని ఆ యౌవనస్థుడు అడిగాడు. అప్పుడు పాస్టర్‌గారు – శ్రమలు సహించినప్పుడే ఓర్పును పొందుతావు. అని చెప్పాడు.

**'యెహోవాకొరకు నేను సహనముతో కనిపెట్టుకొంటిని ఆయన నాకు చెవియొగ్గి నా మొఱ్ఱ ఆలకించెను.** – కీర్తన 40:1

దీర్ఘకాలముగా ఏదైనా అంశము కొరకు ప్రార్థిస్తున్నావా? ప్రార్థనాఫలము కొరకు ఎదురు చూస్తున్నావా? కొన్ని ప్రార్థనలకు వెంటనే జవాబు రాదు. ఆయనను సహనముతో కనిపెట్టాలి. ధైర్యమును విశ్వాసమును విడిచిపెట్టకు; తప్పకుండ ఒకరోజు నా ప్రార్థనకు జవాబు పొందుతాననే ధృడమైన విశ్వాసం దేవునియందు కలిగుండాలి. నీ ప్రతి ప్రార్థన ఆయన సన్నిధికి చేరుతుంది. ఆలస్యము అలక్ష్యము కాదు.

మలేషియాలో బొంగు (వెదురు) సాగు చేసే రైతులు భూమిని చదును చేసి విత్తనములు చల్లి నీరు కట్టి ఎరువుచేసి పంటకొరకు ఓపికతో ఎదురుచూస్తుంటారు. మొదటి సంవత్సరము ఏ ఫలము కనబడదు. అలాగే రెండవ సంవత్సరము, మూడవ సంవత్సరము, నాల్గవ సంవత్సరము ఎదురుచూస్తూనే ఉంటారు. శ్రమపడుతుంటారు గాని ఫలితము కనబడదు. ఐదవ సంవత్సరములో ఆ బొంగు కర్రలు 90 అడుగుల ఎత్తుకు పెరిగిపోతాయి. నాలుగు సంవత్సరాలు ఓపికతో కనిపెట్టి వారు పడిన ప్రయాసమునకు తగిన ఫలమును 5వ సంవత్సరంలో చూస్తారు. ఓర్పుతో కనిపెట్టి గొప్ప లాభము పొందుతారు.

**'కాబట్టి మీ ధైర్యమును విడిచిపెట్టకుడి; దానికి ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును. మీరు దేవుని చిత్తమును నెరవేర్చినవారై, వాగ్దానముపొందు నిమిత్తము మీకు ఓరిమి అవసరమై యున్నది.'** – హెబ్రీ10:34,36

**'నిరీక్షణగలవారై సంతోషించుచు, శ్రమయందు ఓర్పుగలవారై, ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి.'** – రోమా 12:12

దేవుని చిత్తము నెరవేర్చాలన్నా, దేవుని వాగ్దానములు పొందాలన్నా ఓర్పు ఎంతో అవసరము. ఓర్పుచేతనే వాగ్దాన ఫలము పొందుతావు. అబ్రహాము 25 సంవత్సరాలు కనిపెట్టిన తరువాత వాగ్దాన పుత్రుడైన ఇస్సాకును పొందాడు. అనేకులు ఉత్సాహముగా ప్రభువును వెంబడిస్తారు. శ్రమలు రాగానే వెనుకడుగు వేస్తారు. అట్టివారి వలన దేవుడు సంతోషించడు. ప్రభువునందు మీ ప్రయాసము ఏనాడు వ్యర్థము కాదని యెరిగి ఆసక్తితో ఆత్మయందు తీవ్రత కలిగి ప్రభువును సేవించాలి. శ్రమలయందు ఓర్పుగలవారై ప్రార్థనలో పట్టుదల కలిగియుండాలి. నీ శ్రమకు తగిన ఫలము చూస్తాననే నిశ్చయతతో ముందుకు సాగాలి. ఇతరులకు మేలు చేయాలన్నా, కీడు చేసిన వారిని ప్రేమించాలన్నా సహనం చాలా అవసరము. విసుగక మేలు చేస్తే తగిన కాలమందు పంటకోస్తాము.

ప్రతిభారమును సుళువుగా చిక్కులు పెట్టు ప్రతి పాపము విడిచిపెట్టి విశ్వాసమునకు కర్తయైన యేసువైపు చూస్తూ మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తాలని పౌలు భక్తుడంటున్నాడు.

**'ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించియున్నందున మనము కూడ ప్రతి భారమును, సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తనయెదుట ఉంచబడిన ఆనందముకొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు.'** – హెబ్రీ 12:1,2

యేసుక్రీస్తు విశ్వాసము, నిరీక్షణ, ఓర్పు, ఆదరణ, ప్రేమ, సమాధానములకు కర్త. కావున ఆయనలో నీకు విస్తారమైన నిరీక్షణ ఉంది. నీవు ఇతరుల మారుమనస్సు, రక్షణ కొరకు ప్రార్థించినప్పుడు నీ నిరీక్షణను కోల్పోవద్దు. ప్రార్థనయందు పట్టుదల కలిగి; నిరీక్షణయందు సంతోషించాలి. విశ్వాసి పరిశుద్ధాత్మ శక్తిచేత నింపబడినప్పుడే ఓర్పు దీర్ఘశాంతము, సంతోషము, ప్రేమ, సమాధానము వంటి ఆత్మఫలములు ఉద్భవిస్తాయి.

**'కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు నిరీక్షణకర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను, సమాధానముతోను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగినవారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచుకొన వలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలు కొనుచున్నాను.'** – ఎఫెసీ 4:1-3

విశ్వాస జీవితమును కాపాడుకోవాలన్నా, నీ పిలుపును ఏర్పాటును కాపాడుకోవాలన్నా సంఘము కుటుంబము కట్టబడాలన్నా దేవుని కొరకు ఘనమైన కార్యములు చేయాలన్నా ఓర్పు ఎంతో అవసరము. పరిశుద్ధాత్మద్వారా నీలో ఉద్భవించే ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము అనే ఆత్మ ఫలములు కలిగియుండి ఐక్యతను కాపాడుకుంటూ సాత్వికముతోను సంపూర్ణ వినయముతోను నడుచుకోవాలని మిమ్మును బతిమాలుతున్నాను అని పౌలు భక్తుడు అంటున్నాడు. ఎందుకంటే ఓర్పు, ప్రేమ, ఐక్యత లేకుంటే సంఘమైనా, కుటుంబమైనా చీలిపోతుంది. ఒకరిని ఒకరు ప్రేమిస్తూ సహిస్తూ ముందుకు సాగాలి. దేవుడప్పగించిన బాధ్యతలు నమ్మకముగా నిర్వహించాలి. ఎదురుశక్తులు, పోరాటములు, నిందలు, అవమానములు తప్పక ఉంటాయి గాని ఓర్పుతో సహిస్తూ యేసువైపు చూస్తూ ముందుకు సాగినప్పుడు దేవుడు అన్నిటిలో నీకు అత్యధికమైన విజయం అనుగ్రహిస్తాడు. దేవునికి స్తోత్రం! హల్లెలూయ!!

**ప్రార్థన :** కృప గల దేవా, అవమానము నిర్లక్ష్యపెట్టి సిలువను సహించి నిన్ను మాదిరిగా పెట్టుకొని మా విశ్వాసయాత్రలో ఓర్పుతో ముందుకు సాగే కృపనివ్వండి. శ్రమ ఓర్పును కలుగజేస్తుంది. గనుక శ్రమలయందు ఆనందించుట నేర్పించుమని, ఓర్పుతో నీవు మాకిచ్చిన బాధ్యతలు నమ్మకముగా చేయడానికి సహాయము చేయుమని యేసునామములో అడుగుతున్నాము తండ్రీ – ఆమెన్.

# సేవే ప్రథమం

ప్రతియేటా జనవరి 1న నూతన వత్సరాన్ని అత్యధికులు జరుపుకుంటారు. కొన్ని సాంప్రదాయాల్లో వేరే తేదీల్లో జరుపుకున్ననూ ప్రపంచమంతా జనవరి 1న మాత్రమే నూతన వత్సరంగా పరిగణిస్తారు. హంగులూ, ఆర్భాటాలతో వేడుకలు చేసుకుంటారు. కొంతమంది అదే రోజున సేవాకార్యక్రమాలు చేస్తుంటారు. ఇది లోకాన మంచిదే కావొచ్చు. గాని అలా చేసేవారు మరలా చేసేందుకు సంవత్సరమంతా ఎదురుచూచుట ఒకింత బాధాకరం. వారు కేవలం ఆ రోజుకే ప్రాముఖ్యతనిస్తున్నారని అర్థమౌతుంది. ఒకవేళ సేవకే ప్రాముఖ్యతనిస్తే రోజులను పరిగణనలోకి తీసుకోరు. వీలున్నప్పుడల్లా సేవచేస్తారు. ఇదే మంచిది. అందుకు విరుద్ధంగా పుట్టినరోజులు, పండుగదినాలు మరెన్నో దినాల పేరట సేవలు చేసేవారూ ఉన్నారు. వీరిని చూచి మరికొందరు ఇదే సేవనుకొని భ్రమలో పడిపోతూ అట్టివారిని అనుసరిస్తూ దినములను ఆచరించేవారిగా మారిపోతున్నారు. క్రీస్తును కలిగియున్న అనేక క్రైస్తవులు కూడా వారిని అనుసరిస్తున్నారు. ఇది ఎంతమాత్రం హర్షించతగ్గదికాదు. ఇలా రోజులకు ప్రాముఖ్యతనిచ్చేవారు ఆ రోజుకోసం ఎదురుచూస్తూ దేవునిని కూడా ఎదురుచూచేట్లు చేస్తున్నారు. మనం చేసే సేవల నిమిత్తం దేవుడు ఆనందించాలే గాని మరలా ఎప్పుడు చేస్తారా అని ఎదురుచూసే పరిస్థితి దేవునికి రాకూడదని ఎరగాలి. యేసుక్రీస్తు, అపోస్తలులు, ప్రవక్తలు ఇలా బైబిల్లో దేవునికోసం బ్రతికిన వారందరూ దేవున్ని ఆనందింపజేసారేగాని ఎదురుచూసేటట్లు ప్రవర్తించలేదు. ఇలా సేవలు చేసినవారు ధనికులనుకుంటే పొరపాటే! అత్యధికశాతంవారు ధనికులు కాదనే బైబిల్ చెబుతుంది. మరినేడు సేవచేస్తున్నామన్నవారిలో అత్యధికులు ధనికులే. ఆ ధనం కూడా అనేకులకు క్రీస్తును బట్టి ఇతరులిచ్చిందే. ఏమీలేని వారే నాడు ఎంతో గొప్పసేవచేస్తే, నేడు అన్నీ ఉన్న వీరు ఇంకెంత సేవ చేయాలో ఆలోచించండి. దేవుని సంతోషింపజేసే సేవ చేయువారందరూ ఈ లోకాన ఘనత పొందుతూ సుఖసంతోషానందాలను అనుభవిస్తూ అనేకులకు సంభ్రమాశ్చర్యాలను కల్గిస్తారు. అట్టి స్థితి మనకు దేవుడు ఇస్తారు.

– వై.ఎల్. రవిరాజు

---

## 'ధనాపేక్ష' సమస్త కీడులకు మూలము; కొందరు దానిని ఆశించి విశ్వాసమునుండి తొలగిపోయి 'నానాబాధలతో' తమ్మును 'తామే పొడుచుకొనిరి'

చదువబడిన దేవుని మాట అక్షర సత్యము. లోకాన అట్టి ధనాపేక్షుల్లో అది నెరవేతూనే ఉంది. నెరవేరి చెడి'పోయిన' వారిని చూసైనా మిగతావారు మార్పుచెందాలి. ఇది దేవునిచిత్తం. మార్పుచెందితే తమకున్నవన్నీ తాము తగువిధంగా అనుభవించగలరు. లేకుంటే తమకెంతో ఐశ్వర్యమున్నా, విల్లాలు, ప్యాలెస్‌లున్నా జీవితంలో అనుభవించేందుకు అవేవీ అక్కరకురావు. ఉపయోగపడనివైనా ఉపయోగించుకోలేనివైనా ఎన్నున్నా ఏం లాభం? ఆలోచించాలి. మనకు కలిగిన దాంతో తృప్తి పడాలి. అందులో సంతోషముంటుందన్నది దేవుడిస్తున్న భరోసా. ఇవిలేని జీవితాలు... "ఒకడు లోకమంతా సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే వానికేం ప్రయోజనము" అన్న యేసుక్రీస్తు మాటకు సాక్షులు. 'ధనాపేక్ష సమస్త కీడులకు మూలము' అని మరోసారి గుర్తుచేస్తూ... ప్రేమతో మీ బ్రదర్ వై. కనకరాజు

---

## వీరూ దుర్బోధకులేనా...
## ... పరిచర్యా మోసకరమేనా?!

**రాష్ట్రంలో ప్రముఖులుగా ఛలామణి అవుతున్న వారు ఇందున్నారా?!**

## ఆశ్చర్యపోవుట మీ వంతు.. వివరించి నిరూపించుట మా వంతు!

'క్రైస్తవనాడు'.. క్రైస్తవ పేపర్లలో ఓ నూతనాధ్యాయానికి నాంది పలికింది. సంచలనాత్మక రచనలకు వేదికైంది.. ప్రతి రచన దుర్బోధకుల, మోసగాళ్ల నోల్లు మూయించింది.. అట్టి ఘనమైన రచనలు చేసే కుటుంబం గల ఎడిటర్ ఉన్న తొలి పేపరు 'క్రైస్తవనాడు' అన్న పేరు తెచ్చుకుంది. అందుకు 'దేవునికి స్తోత్రము'.

– 'క్రైస్తవనాడు' కుటుంబాలు, తెలుగు రాష్ట్రాలు.



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.